మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం | 23 | నవంబర్ | 2023 | పేజీలు : 8



# బీజేపితోనే రైతులకు భరోసా

- -మోటార్లకు మీటర్లు పెడతారని హరీష్ అనడం సిగ్గుచేటు
- -దుష్ప్రచారాలతో స్థాయి దిగజార్చుకోవద్దు
- -సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి



5 లో



# మోసం చేయడం కేసీఆర్ నైజం

- ఓడించాలే.. పొలిమేర దాటే వరకు తరమాలె
- తింటె బకాసురుడు.. పంటె కుంభకర్ణుడు
- కొడంగల్ వెళ్తే క్రుకాల్సి వాత పెట్టారు
- ఆరు గ్యారంటీలు ముమ్మాటికీ అమలు
- పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

4 లో

# బీజేపీ అంటేనే జూటా పార్టీ



- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవు
- సద్ది తిన్న రేవు తలవాలె
- కేంద్ర నిధులు తీసుకొస్తానన్న రఘునందన్‌రావు విఫలం
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- మంత్రి హరీష్‌రావు

మిరుదొడ్డి, నవంబర్ 22, మనం న్యూస్ః జూటా పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపి పార్టీయే అని, దుబ్బాక నియోజకవర్గంలో అబద్ధాల కోరంటే రఘునందన్‌రావే అని మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు అక్బర్‌పేట భూంపల్లి, నార్సింగి మండల కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపికి మిగతా 2లో..



# దళితులను మోసం చేసిన దగాకోర్ కేసీఆర్

దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 22, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పిన నాటి నుండి నేటి వరకు సీఎం కేసీఆర్ దళితులను, దళిత జాతిని మోసం చేస్తూనే వస్తున్నాడని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క దళితుడికి మంత్రి పదవి ఇవ్వకుండా దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున దుబ్బాక భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా మందకృష్ణ మాదిగ దుబ్బాకలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని హామీ ఇచ్చిన అనంతరం ఎక్కడి నుండి బీజేపికి మద్దతుగా ప్రచారం చేయాలని ఆలోచించి సామాజిక స్పృహ, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తి అయిన దుబ్బాక బీజేపి అభ్యర్థి, నా సోదరుడు రఘునందన్‌రావు నుండే ప్రచారం మొదలు పెట్టాలని మోదీ సభ అనంతరం మొట్టమొదటి ప్రచారం దుబ్బాక నుండే మిగతా 2లో..

- 75 ఏండ్ల నుండి అగ్రవర్ణాలదే ఆధిపత్యం
- అన్ని వర్గాలకు సమన్యాయం బీజేపితోనే సాధ్యం
- మోదీ నేతృత్వంలో దళితులకు పెద్దపీట
- మహిళలకు చట్టసభల్లో స్థానం కల్పించిన వ్యక్తి ప్రధాని మోదీ
- అంబేద్కర్ తర్వాత మహిళల కోసం ఆలోచించిన వ్యక్తి మోదీ
- సోదరుడు రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- బిసి ముఖ్యమంత్రి ఏర్పాటుకు కదం తొక్కాలి
- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



# బీజేపి అంటేనే జూటా పార్టీ



మొదటి పేజీ తరువాయి..

రెండుమూడు సీట్లు కూడా రావని, తెలంగాణను కష్టాలపాలు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. గత ఎన్నికల్లో బీజేపికి రాష్ట్రంలో ఒక్క సీటు మాత్రమే వచ్చిందని, ఒక్క సీటుతో ఒరగబెట్టేది ఏమీ లేదన్నారు. అన్ని సర్వేలు కేసీఆర్ వైపే ఉన్నాయని, మరోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు ఇచ్చిన వాగ్దానాలు వధువుకు పుస్తెమట్టెలు, పట్టుచీర, బీడి కార్మికులకు పెన్షన్, నిరుద్యోగ భృతి, రైతులకు రెండు ఎడ్లు, ఒక బండి, చేగుంట, మిరుదొడ్డి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, పరిశ్రమల ఏర్పాటు వంటి హామీలు ఏమయ్యాయో అడగాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉందన్నారు. కేంద్రం నుండి తీసుకువచ్చి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్న దుబ్బాక అభ్యర్థి రఘునందన్‌రావుకు నిధులెందుకు తీసుకురాలేదో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి నిధులు తెస్తే కొట్టడానికి కొబ్బరికాయలు, కట్ చేయడానికి కత్తెరలు పట్టుకొని తిరిగిన వ్యక్తి రఘునందన్‌రావు అని ఆరోపించారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలు మర్చిపోయి నేడు రఘునందన్‌రావు రైతుల భూములు పోతాయని కొత్త పుకార్లకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఒక గుంట భూమిగానీ, ఊరుకానీ పోదని, రఘునందన్‌రావు చెప్పే జూటా మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసైన్డ్ భూములకు పట్టాలందిస్తామన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణలో మీటర్లు పెట్టనందుకు రూ.25 వేల కోట్లు రాష్ట్రానికి ఇవ్వలేదని స్వయంగా చెప్పడం జరిగిందన్నారు. బీజేపిని గెలిపిస్తే బోర్ల వద్ద మీటర్లు పెడుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కరెంటు కష్టాలే అని, రెండు దొంగ పార్టీలే అని మండిపడ్డారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్‌మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రైతుల భూముల సాగు కోసం కూడవెల్లిని జీవనదిగా మార్చి రైతులకు నీళ్లందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలు మళ్లీ పడొద్దంటే సద్ది తిన్న రేవును తలవాలనే ఉద్దేశంతో కారు గుర్తుకు ఓటేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా,24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, పింఛన్‌లు అందించడం జరుగుతుందన్నారు. శివుడి నెత్తిమీద గంగమ్మ ఉన్నట్లు మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించుకోవడం జరిగిందన్నారు. రైతులకున్న భూమిలో ఒక్క ఎకరం ఎండిపోకుండా బంగారంలా పంటలు పండుతున్నాయంటే సీఎం తీసుకున్న నిర్ణయాలే అన్నారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో సమీకృత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీడి కార్మికుల జీవనోపాధి కోల్పోయేలా బీజేపి 5 శాతం



జిఎస్టీ, కాంగ్రెస్ పార్టీ బీడి కట్టపై పుర్రె గుర్తు వేయడం జరిగిందన్నారు. కానీ కార్మికుల పక్షాన రాష్ట్రం బీడి కార్మికులకు పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ రూపాయి పని చేయని రఘునందన్‌రావు ఢిల్లీ నుండి నిధులు తీసుకురాక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు తానే తెచ్చానని చప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలు మేనిఫెస్టోతోపాటు రామక్క పాటను కూడా నకలు కొట్టడం జరిగిందన్నారు. నూకలు బుక్కుమన్న బీజేపికి ఓటుతో నూకలు లేకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అంటూ అనేవారని, నేడు పోదాం పద బిడ్డో సర్కారు దవాఖానాకు అని అన్నారు. వచ్చే నెలలో రైతురుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, ఆత్మ కమిటీ ఛైర్మన్ బాస్కరాచారి, ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, మాజీ ఎంపిపి పంజాల కవిత శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక పిఏసిఎస్ ఛైర్మన్ కైలాస్, సర్పంచ్ రాములు, స్వరూప బుచ్చయ్య, ఎంపిటిసిలు లక్ష్మి మల్లయ్యతోపాటుఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# దళితులను మోసం చేసిన దగాకోర్ కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..

ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎన్ని పార్టీలు బరిలో నిలిచినా గెలిచే పార్టీ భవితవ్యం కేవలం న్యూట్రల్ ప్రజలపైనే ఉందన్నారు. నాడు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు నేటి తెలంగాణ వరకు తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా ఏ ఒక్క దళిత వ్యక్తికూడా బాధ్యతలు చేపట్టలేదని, కానీ రాష్ట్రంలో ఒక్కశాతం కూడా లేని అగ్రవర్ణాల వారు మాత్రం ముఖ్యమంత్రులుగా చెలామణి అవుతూ దళితులను అణిచివేతకు గురి చేస్తూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అంబేద్కర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు చట్ట సభల్లో స్థానం కల్పించాలని కోరగా ఏ ఒక్కరు ఒప్పుకోకపోవడంతో తన పదవికి రాజీనామా చేసి మహిళలకు చట్ట సభల్లో సమాన అవకాశం కోసం పోరాడాడని, నాడు మొదలు నిన్నటి వరకు ఎంతో మంది ప్రధానులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు మారినప్పటికీ మహిళల పట్ల సరైన ఆలోచన చేయలేదని, కానీ మహిళలకు సైతం చట్ట సభల్లో సరైన స్థానం కల్పించాలని అంబేద్కర్ తర్వాత ఆలోచించిన మహోన్నత వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోదీయే అని కొనియాడారు. కాంగ్రెస్ హయాంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి ఉన్నతమైన స్థానాల్లో అవకాశం ఇవ్వలేదని, కానీ బీజేపి హయాంలో మైనార్టీకి చెందిన అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యారని, నేడు ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపి ప్రభుత్వంలో దళిత జాతికి చెందిన రామ్‌నాథ్ కోవింద్, గిరిజన జాతికి చెందిన ద్రౌపది ముర్ముకు అత్యున్నత స్థానాన్ని కల్పించి బీజేపి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని సమాజానికి చాటి చెప్పారన్నారు. మందకృష్ణ మాదిగ ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకం కాదని, మాల మాదిగ జాతితోపాటు సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన బడిన హక్కులు, ప్రభుత్వాల నుండి రావాల్సిన ఫలాలు అందరికీ సమానంగా అందాలన్నదే తన లక్ష్యమన్నారు. అందులో నుండి పుట్టుకొచ్చినవే నాడు వైఎస్ఆర్ హయాంలోని ఆరోగ్యశ్రీ, వృద్ధులకు పింఛన్ వంటి పథకాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు తానే స్వయంగా నిమ్మరసం తాగించి దీక్ష విరమింపజేసినప్పటికీ దళితులను కేసీఆర్ తీరని అన్యాయం, మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కనీసం మంత్రి వర్గంలో కూడా చోటివ్వకుండా అవమానానికి గురి చేశారని ఆరోపించారు. నేడు తెలంగాణ ప్రజలు పడుతున్న బాధలను చూసి గ్రహించిన ప్రధాని మోదీ మాదిగ రిజర్వేషన్ పోరాటానికి మద్ధతుగా స్వయంగా హైదరాబాద్‌కు హాజరై ఎస్సీ వర్గీకరణ చేసేందుకు హామీ ఇచ్చారన్నారు. మన బతుకులు మారాలన్నా, అగ్రవర్ణాల ఆధిపత్య పోరు తగ్గాలన్నా బీజేపికి ఓటే సి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం 50 శాతం ఉన్న బిసిలు, 18 శాతం పైగా ఉన్న ఎస్సీలు ఎందుకు ముఖ్యమంత్రులు కావడం లేదో మనమంతా ఒక్కసారి ఆలోచించుకోవాలని, ఈసారి బీజేపికి అవకాశం ఇచ్చి దుబ్బాకలో రఘునందన్‌రావును గెలిపించుకొని బీజేపి గెలుపును ఇక్కడి నుండే మొదలు పెట్టాలన్నారు. తదనంతరమే బీజేపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి బిసిని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని, తర్వాత దళితులకు తగిన స్థానం దక్కుతుందన్నారు. కావున ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీలందరూ ఈసారి తమ ఓటు హక్కును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.











# మోసం చేయడం కేసీఆర్ నైజం

సిద్దిపేట/గజ్వేల్, నవంబర్ 22, మనం న్యూస్ ప్రతినిధిః మోసం చేయడం కేసీఆర్ నైజం, నమ్మిన వారిని నట్టేట ముంచడం వెన్నతో పెట్టిన విద్య. గెలిపించిన ప్రజలకు ఏమీ చేయడు. కర్రుకాల్చి వాత పెడుతారని తెలియగానే జారుకుంటడు. ఇప్పటికైనా సోయికి రావాలె...గజ్వేల్‌లో ఓడగొట్టాలే... ఫామ్ హౌజ్ నుంచి తరమాలి అని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డిలకు మద్ధతుగా నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ వేదికగా రెండేళ్ల క్రితం జరిగిన దళిత గిరిజన దండోరాను విజయవంతం చేసి కేసీఆర్ పతనానికి పునాదులు వేస్తే నేడు శాశ్వతంగా పాతాళానికి తొక్కేందుకు ఉప్పెనలా తరలివచ్చిన మీ అందరికీ ధన్యవాదాలన్నారు. నిలకడ లేని చరిత్ర కేసీఆర్‌ది. గెలిపించిన ప్రజలను మోసం చేయడం ఆయనకు అలవాటు. సిద్దిపేటలో గెలిచి ఎంపిగా కరీంనగర్ వెళ్లాడు. అక్కడి నుంచి పాలమూరు వస్తే ఆ బిడ్డలు ఉద్యమానికి అండగా నిలిచి గెలిపిస్తే వారిని మోసం చేసి గజ్వేల్‌కు వచ్చాడు. ఇక్కడి ప్రజలు ఎంతో ఆశతో రెండుమార్లు గెలిపిస్తే నమ్మించి గొంతుకోశాడు. ప్రజల ఆశలు, ఆశయాలను మల్లన్న సాగర్‌లో ముంచాడన్నారు. మల్లన్న సాగర్ భూబాధితుల బతుకులు నేడు ధీనంగా మారాయి. నాడు వారికి అండగా నేనే దీక్షలు చేశా. గజ్వేల్‌లో ఎలాగో ఓటమి తప్పదని కామారెడ్డి పారిపోయాడు. కానీ అసలైన వేటగాడు కామారెడ్డిలో ఉన్నాడన్న విషయాన్ని మరిచాడన్నారు. కాంగ్రెస్‌కు అండగా కామ్రేడ్‌లు సిద్ధంగా ఉన్నారు. కేసీఆర్ గజ్వేల్‌కు వచ్చినప్పుడు ఎలా ఉన్నాడు, ఇప్పుడెలా మారాడో ఆలోచించండి...కాళేశ్వరం పేరుతో చేపట్టిన ప్రాజెక్టుల కాలువలన్నీ కేసీఆర్ ఫామ్‌హౌజ్ కోసమే అన్న చందంగా మారాయన్నారు. కావేరి భాస్కర్‌రావు భూములను కాపాడేందుకు అమాయక రైతులను నట్టేట ముంచి భూములు లాక్కున్నాడన్నారు. కష్టపడి ధాన్యం పండిస్తే తేమ పేరుతో, తాలు పేరుతో క్వింటాల్‌కు కోత పేరుతో గిట్టుబాటు ధర ఇవ్వక అరిగోస పెడుతున్నాడన్నారు. కేసీఆర్ పండించిన ధాన్యానికి కావేరీ భాస్కర్‌రావు క్వింటాల్‌కు రూ. 4250 ఎలా చెల్లిస్తాడు, ఈ భూముల్లో ఏమైనా బంగారం పండుతోందా... అవసరమైతే రైతులు పండించిన ధాన్యం, కేసీఆర్



పండించిన ధాన్యాన్ని ల్యాబ్‌కు పంపుదామన్నారు. దోచుకున్న లక్ష కోట్లను బరాబర్ వసూలు చేసే బాధ్యత నాది, కేసీఆర్‌ను ముమ్మాటికీ ఓడించాలే, అంతటితో ఆగకుండా పొలిమేర దాటే వరకు తరమాలన్నారు. హైదరాబాద్ చుట్టూ అక్రమంగా దోచుకున్న పదివేల ఎకరాలకు వొంగోబెట్టి గుద్ది గుంజుకుందామన్నారు. గుక్కెడు బువ్వ చాలంటూ గజ్వేల్‌కు వచ్చిన కేసీఆర్ నేడు బకాసురుడయ్యాడన్నారు. ఎంత తిన్నా సరిపోదు.. భూములు, డబ్బులు తినడంలో బకాసురుడని, ప్రజలకేమీ చేయని, ఫామ్‌హౌజ్ నుండి బయటకు రాని కుంభకర్ణుడన్నారు. మరోసారి మోసపోయి కేసీఆర్‌ను గెలిపించారో ఇక చేతికి అందడు, తుపాకీ గుండుకు దొరకడన్నారు. ఇక రాబోయేది కాంగ్రెస్ సర్కారే, భూ బాధితులకు అండగా ఉంటాం, పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యకు పరిస్కారం చూపుతానన్నారు. నేను గజ్వేల్‌కు వస్తున్నా అని తెలియగానే కేసీఆర్ కొడంగల్‌కు వెళ్లాడు. అక్కడి ప్రజలు మూతిమీద గుద్ది వెనక్కి పంపిన విషయాన్ని గమనించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా... ఆరు గ్యారంటీలు అమలు చేయడం వంద శాతం గ్యారంటీ అన్నారు.

## ఈటల సమక్షంలో బీజేపిలోకి పలువురి చేరిక



కొండపాక, నవంబర్ 22, మనం న్యూస్ః కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి సర్పంచ్ బడేకోల్ లావణ్య నర్సింలుతోపాటు పలువురు బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బుధవారం బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నాయి తప్ప ప్రజల కోసం ఆలోచించడం లేదన్నారు. బీజేపితోనే ప్రజా సంక్షేమం, అన్ని వర్గాలకు సమన్యాయం సాధ్యమవుతుందన్నారు.

## కాంగ్రెస్‌వన్నీ జూటా మాటలే

### -వచ్చేది ముమ్మాటికీ బిఆర్ఎస్ సర్కారే

### -రాష్ట్ర మంత్రి హరీష్‌రావు



సిద్దిపేట, నవంబర్ 22, మనం న్యూస్ ప్రతినిధిః మాటలు తప్ప కాంగ్రెస్ దగ్గర చేతలేమీ లేవని, ఊకదంపుడు ఉపన్యాసాలు, ఊదరగొట్టే స్పీచ్‌లతో ఓట్లు పడవని రాష్ట్ర మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం నాడు రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ బత్తుల మమతారెడ్డి కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీష్‌రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందున్న బిఆర్ఎస్‌నే ప్రజలు ఆశీర్వది స్తారని, ఆరునూరైనా బిఆర్ఎస్ సర్కార్ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# డేరా బాబాలను కొంటే గెలవలేవు

### -ప్రజల మనసు గెలవాలి

### -పద్మారెడ్డిపై మైనంపల్లి రోహిత్ ఘాటు వ్యాఖ్యలు

పాపన్నపేట, నవంబర్ 22, మనం న్యూస్ః ఎంతమంది డేరా బాబాలను కొన్నా తనపై ఓడిపోవవడం ఖాయమని, ఎన్నికల్లో గెలవాలంటే కొనాల్సింది డేరా బాబాలాంటి నాయకులను కాదని, ప్రజల మనసును గెలవాలని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ పద్మాదేవేందర్‌రెడ్డిని విమర్శించారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్రవహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో రోహిత్‌కు మహిళలు మంగళహారతులతో యువకులు బాణాసంచాలు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన వాడవాడలా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లును విజ్ఞప్తి చేశారు. ప్రచారంంలో భాగంగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి సుమారు 200 మంది చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేరా బాబాల్లాంటి వందమంది నాయకులను డబ్బులతో కొన్నా మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని కొనలేవని, ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల మనసు గెలవాలని సూచించారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా





అవకాశం ఇస్తే కనీసం కార్యకర్తలు చనిపోయినా అటు వైపు తొంగిచూడలేదని, కార్యకర్తలకు ఆపద వస్తే పట్టించుకోని ఎమ్మెల్యే తను ఎమ్మెల్యేగా గెలవడానికి మాత్రం గడపగడపకు తిరగడం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ఎన్నికలు వచ్చినపుడే మాత్రమే గ్రామాల వైపు తొంగి చూడడం ఆమె నైజమన్నారు. మెదక్ అభివృద్ధికి ఆటంకంగా మారిన ఎమ్మెల్యేకు మెదక్ ప్రజల ఉసురు తగులుతుందని, పద్మాదేవేందర్‌రెడ్డికి ఇవే చివరి ఎన్నికలని జోస్యం చెప్పారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, పేద ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. అంతకుముందు మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ కక్షపూరిత రాజకీయాలు సరికాదని, తనను మాత్రమే టార్గెట్ చేస్తే భరిస్తానని, తనను నమ్ముకున్న ప్రజలను టార్గెట్ చేస్తే మాత్రం తిప్పి కొడుతామన్నారు. తనపై మండలంలో పై చేయి సాధించడం కోసం చేస్తున్న విపరీత ప్రయత్నాలు ఫలించవన్నారు. ప్రజలందరూ తమ వైపు ఉన్నారని, నమ్ముకున్న ప్రజల సహకారం ఉన్నన్ని రోజులు తననేమీ చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, పాపన్నపేట ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు బాబర్, జంగం రాములు, వడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లడిగేందుకే రాడు... ఓట్లేందుకెయ్యాలె

**-డబ్బులు కేంద్రానివి... సోకు రాష్ట్ర సర్కార్‌దా?**

**-రంగనాయక సాగర్ బాధితుల్లో నౌకర్లు ఎందరికొచ్చాయి?**

**-సిద్దిపేట బీజేపీ అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి**

సిద్దిపేట, నవంబర్ 22, మనం న్యూస్‌: ప్రతినిధి: తొమ్మిదిన్నరేళ్ల పాలనలో సిద్దిపేటలో అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతి, అక్రమాలు వెరసి కోట్ల రూపాయలు సంపాదించినందున ఎక్కడ ప్రజలు నిలదీస్తారోనన్న భయంతో ఓట్లడిగేందుకే రాని హరీష్‌రావుకు ఓట్లెందుకెయ్యాలని బీజేపీ సిద్దిపేట అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమం, ఆపై సెంటిమెంట్‌తో ఓట్లేయమని వస్తే కడుపులో పెట్టుకొని లక్షకు పైగా మెజార్టీ అందిస్తే చివరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి కోట్లాది రూపాయలు కూడగట్టుకొని అనుయాయులకే అడ్డగోలు ఆస్తులు దోచిపెడుతూ సామాన్య ప్రజల ఊసే మరిచాడన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 15వ వార్డు ఇమాంబాద్‌లో





జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ సిద్దిపేటకు కేంద్రం ఎన్ని డబ్బులిచ్చిందో, ఎన్ని ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అన్నారు. సిద్దిపేటలో కనిపిస్తున్న ప్రతి పనికి డబ్బులు కేంద్రానివేనని, సోకు మాత్రం హరీష్‌రావు చేసుకుంటుండని అన్నారు. ఇమాంబాద్ రైతులు 700 ఎకరాలకు రంగనాయక సాగర్ కోసం త్యాగం చేస్తే కనీసం వారిని పట్టించుకోలేదన్నారు. కనీసం ఒక్కరికైనా భూ నిర్వాసితుల్లో ఉద్యోగం ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రధాన్ ఆవాస్ యోజన పథకం కింద వచ్చిన డబ్బులను మళ్లించి డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టి మా పైసలే అంటూ గొప్పలు చెప్పుకుంటున్నాడన్నారు. జాతీయ భావం, హైందవ ఏకత కోసం పని చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపుతానన్నారు. ఇమాంబాద్‌తోపాటు మరికొన్ని గ్రామాలు మున్సిపల్‌లో విలీనం చేసినపుడు ఉపాధిహామీ పథకం అలాగే ఉండాలని తానెంతో పోరాటం చేసినప్పటికీ కనీసం ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పదండి విద్యాసాగర్, ఉప్పెన గౌరీ శంకర్, శశిధర్, వంశీరెడ్డి, తొడుపునూరి వెంకటేశం, ఒచినీళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**-పోలీస్ కమీషనర్ శ్వేత**



సిద్దిపేట రూరల్, నవంబర్ 22, మనం న్యూస్‌: సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి వారం రోజుల పాటు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ నేటి నుండి ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదని, అత్యవసరమైతే ముందుగా పోలీసుల అనుమతి తీసుకో వాలని సూచించారు. శాంతిభద్రత పరిరక్షణకు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజల సహకారం అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పేదల పక్షపాతి కేసీఆర్



కొండపాక, నవంబర్ 22, మనం న్యూస్‌: పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి సర్పంచ్ మిట్టపల్లి వసంత ఋషి అన్నారు. బుధవారం కోనాయిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఇంచార్జ్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రిని మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను, అమలు చేయబోయే పథకాలను ప్రజలకు వివరించారు.

## బిఆర్‌ఎస్‌కు ప్రజల బ్రహ్మరథం

**-కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం**

**-ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

జగదేవ్‌పూర్, నవంబర్ 22, మనం న్యూస్‌: జగదేవ్‌పూర్ మండలంతోపాటు గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంతాయిగూడ, మందాపూర్, పలుగుగడ్డ, కొండాపూర్, దౌలాపూర్, గొల్లపల్లి, అలీరాజ్‌పేట, నిర్మల్‌నగర్ గ్రామాల్లో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఆయన మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ





ఈసారి ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. నేడు ప్రతి గ్రామంలో ప్రజలు బిఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే బిఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కేవలం వారి పార్టీ ఉనికి కోసమే ఆరాటపడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈటల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఈటల తిరిగి వెళ్లిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ గుప్త, ఏఎంసి వైస్ ఛైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, సర్పంచ్‌లు సత్యం యాదలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి రాజేశ్వరి రవి, జహంగీర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుందాం: ఎంపిపి సంధ్య



దౌల్తాబాద్, నవంబర్ 22, మనం న్యూస్‌: రెండు పర్యాయాలు మెదక్ పార్లమెంట్ ఎంపిగా ప్రజలకు సేవలందించిన కొత్త ప్రభాకర్‌రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యేగా ఈసారి జరిగే ఎన్నికల్లో గెలిపించుకుందామని ఎంపిపి సంధ్య అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలంలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి స్థానిక వృద్ధులతో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, బిఆర్‌ఎస్ గెలిస్తే పింఛన్ మరింత పెరుగుతుం దన్నారు. అంతేకాకుండా దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పూజితరెడ్డి, లత, భాగ్య, స్వప్న ఉన్నారు.

# బీజేపితోనే రైతులకు భరోసా

సిద్దిపేట అర్బన్, నవంబర్ 22, మనం న్యూస్‌: బీజేపితోనే రైతులకు భరోసా ఉంటుందని సిద్దిపేట బీజేపి అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపి వస్తే మోటార్లకు మీటర్లు పెడుతారని మంత్రి హరీష్‌రావు చెప్పడం సిగ్గుచేటని, దుష్ప్రచారం మానుకోవాలన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో మోటార్లకు మీటర్లు పెడుతారని చెప్పినా ప్రజలు బీజేపినే గెలిపించారని గుర్తు చేశారు. మీ తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికి బీజేపిపై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. రైతుబంధు చిన్న, సన్నకారు రైతులకంటే భూస్వాములకే లాభం చేకూరుస్తుందన్నారు. ఫసల్ బీమా రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది కానీ బిఆర్‌ఎస్ ప్రభుత్వం దీన్ని విస్మరించిందన్నారు. బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత వరికి క్వింటాలుకు రూ. 3100 మద్దతు ధర ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. రైతుల నోట్లో మట్టి కొడుతున్న ప్రభుత్వం బిఆర్‌ఎస్ అని, బీజేపిపై లేనిపోని ఆరోపణలు చేసి హరీష్‌రావు స్థాయిని దిగజార్చుకోవద్దని హితవు పలికారు. నాపై బురదజల్లడం సరికాదని, నేను తెల్లకాగితం లాంటివాడినని, నేను ఎవరికీ అమ్ముడు పోలేదని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

తాను ఎవరికీ బినామీ కాదన్నారు. నన్ను తప్పు పట్టే వాళ్లకు నేను సవాల్ చేస్తున్నానని, నేడు 10 గంటలకు సిద్దిపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో పసుపు నీళ్లతో తడి బట్టలతో ప్రమాణం చేస్తానని, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. నేను రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. సిద్దిపేట ఓటర్లు నాకు అవకాశం ఇచ్చి ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం, గోనె మార్కండేయులు, శేఖర్, సురేష్, రాజు, దాబా నరేష్, రావల్లి శ్రీనివాస్, సంతోష్, వెంకట్, పద్మ, జ్యోతి, వినోద పాల్గొన్నారు.

# ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

**-పోలింగ్ పూర్తయ్యే వరకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి**

**-ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా సీనియర్ డిఈసి నితేష్ కుమార్ వ్యాస్**

సిద్దిపేట, నవంబర్ 22, మనం న్యూస్ ప్రతినిధిః అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను సక్రమంగా నిర్వర్తించేలా తగిన చర్యలు చేపట్టాలని ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా సీనియర్ డిఈసి నితేష్ కుమార్ వ్యాస్ అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం ఢిల్లీ నుండి రాష్ట్రంలో జరుగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లా అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ వ్యాస్ మాట్లాడుతూ నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలు సమర్పించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో






పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలు అందించాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవియం యంత్రాల పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల దృష్ట్యా అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఓటర్ చిట్టీల పంపిణీ 70 శాతం పూర్తయిందని తెలపారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ రవి కుమార్, ఎన్నికల సూపరిండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌కు మద్ధతుగా

# ముదిరాజ్‌ల తీర్మానం



ములుగు, నవంబర్ 22, మనం న్యూస్ః నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కే తమ పూర్తి మద్ధతు ప్రకటిస్తున్నట్లు ముదిరాజ్ కులస్తులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తులు మండల అధ్యక్షులు జోగిని రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి కేసీఆర్‌కు మద్ధతు ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గజ్వేల్‌తోపాటు నియోజకవర్గంలోని మండలాలన్నీ అభివృద్ధి బాట పట్టాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి చేసే నాయకుడికే తమ పూర్తి మద్ధతని, ఆ వ్యక్తి కేసీఆర్ అన్నారు. కావున నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ముదిరాజ్‌ల ఓట్లన్నీ కేసీఆర్‌కే వేస్తామని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హరిబాబు, మండల బిసి సెల్ అధ్యక్షులు బాబు , ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూచక్రం, గజ్వేల్ కొరివి కృష్ణ స్వామి, అధ్యక్షులు నగేష్, ఆరె చంద్రం, రామచంద్రం, శివరాములు, మల్లేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు అండగా సీఎం కేసీఆర్

**-ఈటల మాయమాటలు నమ్మి విడిపోతే నష్టపోతాం**

**-రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి**





గజ్వేల్, నవంబర్ 22, మనం న్యూస్ః ముదిరాజ్‌లకు అండగా సీఎం కేసీఆర్ ఉంటారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం దిలాల్‌పూర్‌లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. ముదిరాజ్ సమాజ ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రతిష్టాత్మక చర్యలు తీసుకోగా, మరేమైనా సమస్యలుంటే చర్చించి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుతో పరిష్కరించుకుందామన్నారు. అంతేకానీ బీజేపి , కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ముదిరాజల్ ఆత్మగౌరవ భవనానికి కోకాపేటలో విలువైన ఐదెకరాల భూమి, రూ. 5 కోట్లు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గజ్వేల్‌లో రెండెకరాల్లో అధునాతన హంగులతో రూ.5 కోట్లతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నారన్నారు. కావున ఈటల రాజేందర్ చెప్పే మాయమాటలను నమ్మి విడిపోతే మనం పూర్తిగా మోసపోతామని, వారి మాటలను నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ముదిరాజ్‌లను ప్రోత్సహిస్తూ ఆరు లక్షల మత్స్యకార సభ్యత్వాలు ఇవ్వగా సబ్సిడీపై టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్‌లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుబల్ల సత్తయ్య, యూత్ ప్రెసిడెంట్ అల్లుడు జగన్, ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల అధ్యక్షులు బెండె మధు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కొంటెమైన నర్సింలు, కొండపాక అధ్యక్షులు జిరా రాజుతోపాటు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ను ఒక్కసారి ఆశీర్వదించండి

సిద్దిపేట రూరల్, నవంబర్ 22, మనం న్యూస్ః బీజేపి బిఆర్ఎస్ నాయకులు అబద్ధాల మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. పట్టణంలోని 43, 30, 42, 32, 33 వార్డులలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంఓ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను వివరిస్తూ బిఆర్ఎస నాయకుల మోసాలను ఎండగట్టారు. కాంగ్రెస్‌కు ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్, బొమ్మల యాదగిరి, మజర్ మాలిక్, నాయిని నర్సింహారెడ్డి, కలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో బీజేపి గెలుపు ఖాయం

**-గడపగడపకు అపూర్వ స్పందన**

**-రఘున్న గెలిస్తే దుబ్బాక మరింత అభివృద్ధి**

**-మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి సుధారెడ్డి**



దుబ్బాక, నవంబర్ 22, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి గోవిందుగారి సుధారెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో రఘునందన్‌రావుకు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు మూడేళ్లలోనే దుబ్బాకను అభివృద్ధి చేశాడని, మరోసారి గెలిపించి ఐదేళ్లు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా బీజేపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గెలిచిన మూడేళ్లలో వంద పడకల ఆసుపత్రి, ఐఓసి భవనం, ఐటిఐ కళాశాల భవనం, నూతన బస్టాండ్ నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టారని, మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్‌రావును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఉప ఎన్నిక ఫలితాలే పునరావృతం కావాలి

**-ఈసారీ భారీ మెజార్టీతో రఘునందన్ గెలవాలి**

**-రఘునందన్ అంటే కేసీఆర్‌కు భయం పుట్టుకొచ్చింది**

**-బీజేపి చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్**

దుబ్బాక/రాయపోల్, నవంబర్ 22, మనం న్యూస్ః 2020 ఉప ఎన్నికల్లో దుబ్బాకలో వచ్చిన ఫలితాలే ఈసారి సాధారణ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు పునరావృతం చేయాలని, దుబ్బాక గడ్డపై మరోసారి కాషాయ జెండాను ఎగురవేయాలని బీజేపి చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్



రావుతో కలిసి రాయపోల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద





ర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు ఎంతో చైతన్యవంతులని, దుబ్బాక నియోజకవర్గ ప్రజల్లో ఉన్న చైతన్యం మరెక్కడా లేదన్నారు. అధికారంలో ఉన్న కేసీఆర్‌ను కాదని ప్రశ్నించే గొంతుకైన రఘునందన్ రావును ఉప ఎన్నికల్లో ఏ విధంగా గెలిపించారో, ఈసారి కూడా అదే ప్రశ్నించే గొంతుకను మరింతగా ప్రశ్నించేలా, ప్రభుత్వాన్ని ఎదురించేలా మరింతగా భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలన్నారు. కేసీఆర్‌తోపాటు బిఆర్‌ఎస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు ఇక్కడ భయపడే వారెవరూ లేరని, దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఎవరికి భయపడరని, భయపడే అవసరం కూడా లేదని, మీకు అండగా సింహం లాంటి రఘునందన్‌రావు ఉన్నాడన్నారు. ఇలాంటి నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని, మీ భవిష్యత్తు ప్రశ్నార్థకం కాకుండా ఉండాలంటే రఘునందన్‌రావును గెలిపించుకొని బిఆర్‌ఎస్ పార్టీకి, కేసీఆర్ గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా చేయాలన్నారు. ఆరడుగుల బుల్లెట్ వచ్చినా, కేసీఆర్ కొడుకు వచ్చినా, ఎవరొచ్చినా దుబ్బాక గడ్డపై ఎగిరేది కాషాయ జెండానే అని, ఇచ్చిన మూడేళ్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దుబ్బాక ప్రజల కోసం రఘునందన్‌రావు ఎంతగానో తాపత్రయపడ్డాడన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్ల కాలంలో చేయగలిగిన అభివృద్ధి చేశాడని, మిగతా అభివృద్ధి చేయాలన్నా, సమగ్రాభివృద్ధికై ప్రజలు మరోసారి రఘునందన్‌రావును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట నుండి ఒకడు, సిరిసిల్ల నుండి ఒకడు వచ్చి దుబ్బాకలో పెత్తనం చెలాయించేది ఏమీ లేదని, అది కమలం అడ్డా అన్నారు. ఇప్పటికే దుబ్బాక అంటే కేసీఆర్‌కు భయం పట్టుకుందని, రఘునందన్‌రావు అసెంబ్లీలో అడుగుపెడితే తన భండారమంతా బయటపడుతుందని భయపడుతున్నాడని, అలాంటి సింహాన్ని అసెంబ్లీకి మరోసారి పంపాలని ఆయన కోరారు.



## పేదల సంక్షేమమే బిఆర్‌ఎస్ లక్ష్యం

**-దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన**

**-అసత్య ప్రచారం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి మానవత్వం లేదు**

**-మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్**

దౌల్తాబాద్, నవంబర్ 22, మనం న్యూస్ః పేదల సంక్షేమమే బిఆర్‌ఎస్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, దుబ్బాక బిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీకృష్ణా రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిరుమలాపూర్, మహ్మద్‌షాపూర్, కోనాపూర్, షేర్‌పల్లి, బందారం, నర్సంపేట, మల్లేశంపల్లి, శౌరీపూర్, మధునగర్, ముబారస్‌పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు బతుకమ్మలు, బోనాలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేయాలని, బీజేపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24





గంటల కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 60 ఏళ్ల కాలంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధి కేవలం 9 ఏండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. గతంలో మాజీ మంత్రిదివంగత నేత ముత్యంరెడ్డి అనారోగ్యానికి గురైతే సీఎం కేసీఆర్ మెరుగైన వైద్యం చేయించారన్నారు. నాడు సీఎం కేసీఆర్ ఎంతో గొప్ప వ్యక్తి అన్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నేడు విమర్శించడం సిగ్గుచేటన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోటును ఖండించాల్సిందిపోయి అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. మూడేళ్ల అధికారంలో ఉన్న రఘునందన్‌రావు మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశాడన్నారు. మీ ఆశీస్సులతో మెదక్ ఎంపిగా ప్రభాకర్‌రెడ్డి సేవ చేశాడని, ఇప్పుడు దుబ్బాక ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో దుబ్బాకను మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాధర్ సంధ్య రవిందర్‌రెడ్డి, , జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్‌లు గడ్డమీద భాగ్య, ఎల్లం, కావేటి స్వప్న పూర్ణయ్య, స్వప్న జనార్ధన్ రెడ్డి, పూజిత వెంకట్‌రెడ్డి, దార సత్యనారాయణ, యాదగిరి, లత మధుసూదన్‌రె డ్డి, చిత్తారి గౌడ్, శివకుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



పాపన్నపేట, నవంబర్ 22, మనం న్యూస్ః మండల పరిధిలోని పొడిచేన్‌పల్లి గ్రామానికి చెందిన పాపయ్య, రజనీకాంత్‌రెడ్డి, మైనార్టీ నాయకులు యాదుల్ సహా 30 మంది బిఆర్‌ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# జన నేతకే జై



సిద్దిపేట, నవంబర్ 22, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట ప్రజలు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న హరీష్‌రావుకు ప్రచారంలో అడుగడుగునా బ్రహ్మారథం పడుతున్నారు. 23, 24, 25, 15, 16వ వార్డులలో బిఆర్ఎస్ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపను తడుతూ నియోకవర్గంలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే హరీష్‌రావును బంపర్ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గాడిచెర్లపల్లిలో అంబేద్కర్ సంఘం, ఇందిరమ్మ కాలనీలో విశ్వకర్మ అధ్యక్షులు సాయన్నగారి రామచంద్రం ఆధ్వర్యంలో తమ ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ మద్ధతు తెలుపుతూ మద్ధతు పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, పాతూరి సులోచన శ్రీనివాస్‌రెడ్డి, బర్ల మల్లికార్జున్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బిఆర్ఎస్ నాయకులు గుండ్ల యోగేందర్, నందని శ్రీనివాస్, పోశెట్టి శ్రీకాంత్, బచ్చు రమేష్, మాంకాలి నవీన్, పుల్లూరి శివ, జిల్లా శ్రీనివాస్, కూర బద్రి, మాజీ కౌన్సిలర్ గురజాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

–చిన్నకోడూరులో..... అభివృద్ధి నాయకుడు, నిత్యం మా వెంట ఉండే హరీష్‌రావుకే ఓట్లేస్తామని మెట్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డెర, శ్రీకృష్ణ యాదవ, ముదిరాజ్ సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి తీర్మాన పత్రాన్ని వైస్ ఎంపిపి కీసర పాపయ్య, మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో లక్ష యాభైవేల పై చిలుకు మెజార్టీతో హరీష్‌రావు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి విజయ








వినయ్‌రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

–నంగునూరులో... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు ఉమ, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్‌సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్మెట, అప్పలాయ చెరువు గ్రామాల్లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగం గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు రాగానే ఇతర పాఈర్టల నాయకులు వచ్చి మాయమాటలు చెప్పి ఓటు వేయించుకొని వెళ్తారని, అలాంటి వారిని నమ్మకుండా నిజంగా అభివృద్ధి చేసిన పార్టీకే ఓటు వేయాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. కావున ప్రజలంతా అహర్నిశలు నియోజకవర్గ ప్రజల కోసం పని చేసే నిత్యం ప్రజల వెన్నంటి ఉండే హరీష్‌రావుకు కారు గుర్తుకు ఓటేసి లక్షా యాభై వేల పై చిలుకు మెజార్టీతో గెలిపించేందుకు తమ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజీద్, మల్లవ్వ, ఎంపిటిసి బాబు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, నాయకులు కూతురు రాజిరెడ్డి, పద్మారెడ్డి, రాజయ్య, అల్లిబిల్లి



నరసింహారావు,



తెరాస గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ రవిందర్‌రెడ్డి, గోవిందారం రవి నార్లాపురం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.





